EVENING EDITION

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

4PM www.suryaa.com

బుధవారం

16-07-2025

పేజీలు: 02







నేడు మరోసారి సిట్ ముందుకు

# ప్రభాకర్ రావు

ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ప్రభాకర్ రావు బుధవారం ఉదయం మరోసారి సిట్ అధికారుల ముందు విచారణకు హాజరయ్యారు. అయితే మంగళవారం ప్రభాకర్ రావును విచారించగా.. ఆయన విచారణకు సహకరించలేదని అధికారులు తెలిపారు. దీంతో ఆయన ఫోన్‌ను సిట్ అధికారులు సీజ్ చేశారు. సెల్‌ఫోన్‌లో డేటాను డిలీట్ చేసినట్లు గుర్తించారు. అయితే ఆయన ఫోన్‌ను FSLకు పంపారు.



## హీరో రవితేజకి పితృ వియోగం!

గత కొన్ని రోజులు కితమే దిగ్గజ సంగీత దర్శకుడు కీరవాణి తండ్రి, మొన్ననే లెజెండరీ నటులు కోట శ్రీనివాసరావు గారు లాంటి వారు తమ తుది శ్వాస విడిచిన ఘటనలు మరవకుండానే ఇపుడు మరో విషాద వార్త బయటకి వచ్చింది. మరి ఇది కూడా ప్రముఖ హీరో మాస్ మహారాజ రవితేజ ఇంట జరగడం బాధాకరం. అయితే రవితేజ తండ్రి రాజగోపాల్ రాజు గారు తన 90వ ఏట తన తుది శ్వాస విడిచినట్టుగా ఇపుడు కన్ఫర్మ్ అయ్యింది. నిన్న రాత్రి సమయంలో హైదరాబాద్ లోనే రవితేజ ఇంట ఆయన తుదిశ్వాస విడిచారట. దీనితో వారి ఇంట తీరని విషాదం నెలకొంది. మరి ఈ వార్త విన్న సినీ ప్రముఖులు, అభిమానులు విచారం వ్యక్తం చేస్తూ రవితేజకి తన కుటుంబానికి తమ సంతాపం వ్యక్తం చేస్తున్నారు.



# 5 ఏళ్లు దాటాక పిల్లల ఆధార్

# అప్‌డేట్ తప్పనిసరి

## 7 ఏళ్లు దాటినా చేయకపోతే డీ యాక్టివేట్

బాల ఆధార్ తీసుకున్న పిల్లలు ఐదేళ్ల తర్వాత తప్పనిసరిగా వేలిముద్రలు, కనుపాపలు, ఫొటో అప్‌డేట్ చేయాలని, లేకపోతే వారి ఆధార్ డీ యాక్టివేట్ అవుతుందని భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ పేర్కొంది. ఐదేళ్ల లోపు పిల్లలకు బయోమెట్రిక్, ఐరిస్ అవసరం లేకుండా కేవలం ఫొటో మాత్రమే తీసుకొని యూఐడీఏఐ బాల ఆధార్ ఇస్తోంది. అటువంటి పిల్లలు ఏడేళ్లు దాటక మునుపే తప్పనిసరి వారి బయోమెట్రిక్, ఐరిస్, ఫొటోను వారి దగ్గరలోని ఆధార్ కేంద్రాలలో అప్‌డేట్ చేసుకోవాలని వారి ఆధార్‌లో నమోదై ఉన్న ఫోన్ నెంబర్‌కు యూఐడీఏఐ సందేశాలు పంపించింది. ఐదు నుంచి ఏడేళ్ల లోపు పిల్లలు ఆధార్ అప్‌డేట్ చేసుకుంటే ఉచితమని, ఏడేళ్లు దాటిన పిల్లలకు రూ.100 చెల్లించాలని తెలిపింది.

గతంలో పిల్లలకు 5, 15 ఏళ్లు రెండు వయసు వారికి అప్‌డేట్ చేయించేవారు. అయితే పిల్లలు ఏడేళ్లు దాటక ముందు కూడా ఒకసారి అప్‌డేట్ చేయించుకోవడం తప్పనిసరి. ఆ తర్వాత 15 ఏళ్లు వచ్చే సమయానికి ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేట్ చేయించుకోవాలి. ఆధార్‌లో ఐరిస్, ఫింగర్ ప్రింట్స్ ఎప్పటికప్పుడు అప్‌డేట్ గా ఉండాలి అప్పుడే వెరిఫికేషన్ సులభం అవుతుంది. ఆధార్ అప్‌డేట్ కు పిల్లల తల్లిదండ్రులు లేదా గార్డియన్ ఆధార్ కేంద్రానికి వెళ్లి ప్రక్రియ పూర్తి చేయవచ్చు. మీ దగ్గరలో ఉన్న ఆధార్ సెంటర్ కి వెళ్లి పిల్లల ఒరిజినల్ ఆధార్ కార్డు మీతో పాటు పిల్లలను తీసుకువెళ్లి ఐరిస్, ఫింగర్ ప్రింట్స్ స్కాన్ చేయించాలి. అప్పుడు మీ పిల్లల ఆధార్ బయోమెట్రిక్ కొన్ని రోజుల్లో అప్‌డేట్ పూర్తవుతుంది. ఇంకా పిల్లల ఆధార్ బ్యాంకు ఖాతా, స్కూల్ అడ్మిషన్ ఇతర ప్రభుత్వ రంగ పథకాలు లో ఎలాంటి ఇబ్బందులు ఉండవు. పిల్లల గుర్తింపునకు ఏడేండ్లు వచ్చేసరికి తప్పకుండా ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేట్ చేయించుకోవాలని తెలిపింది.

మీరు ఒకవేళ పాస్‌పోర్ట్ అప్లై చేయాల్సి వచ్చిన, స్కాలర్షిప్ కి కూడా ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేట్ లేకపోతే సులభతరం కాదు. ఏడేండ్లు రాగానే పిల్లలు ఆధార్ కార్డు వివరాలు అప్‌డేట్ చేయించుకోవాలి. ఇది అధికారిక వెబ్‌సైట్ UIDAU.GOV.IN లో కూడా అందుబాటులో ఉంది. ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేట్ చేయడం వల్ల ఎలాంటి ఫ్రాడ్ కు కూడా తెర తీయడానికి ఉండదు. మనదేశంలోని ప్రతి ఒక్కరు ఈ గైడ్లైన్స్ తెలుసుకొని ఉండాలని యుఐడిఐ తెలిపింది.



వీధి కుక్కలకు ఆహారం పెట్టాలనుకునేవారు

## ఇంట్లోకే తీసుకెళ్లి పెట్టొచ్చుగా?

వీధి కుక్కలకు ఆహారం పెట్టాలనుకునేవారు వీధుల్లో కాకుండా, వారి ఇంట్లోనే ఆహారం ఎందుకు పెట్టకూడదని ప్రశ్నించిన సుప్రీంకోర్టు . కాలనీలలోని వీధి కుక్కలకు ఆహారం పెడుతున్నందుకు స్థానికులు వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ. వీధి శునకాలకు ఆహారం పెట్టాలనుకునేవారు ప్రతి రోడ్డును ఉపయోగించుకుంటే మనుషులకు స్థలం ఎక్కడ ఉంటుందని ప్రశ్నించిన ధర్మాసనం. శునకాలపై ప్రేమ ఉన్నవారు వాటిని తమ ఇంటికే తీసుకెళ్లి ఆహారం పెడితే ఎవరు ఆపుతారని అడిగిన సుప్రీం . సంక్షేమ సంఘాలు, అపార్ట్‌మెంట్ ఓనర్ అసోసియేషన్లు తమ ప్రాంతంలోని శునకాలకు ఆహారం ఇవ్వడానికి అవసరమైన ఏర్పాట్లు చేసే బాధ్యత ఉంటుందని నోయిడాకు చెందిన ఓ వ్యక్తి అలహాబాద్ హైకోర్టులో పిటిషన్. ఇందుకోసం ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగించని ప్రదేశాలలో కుక్కలకు ఫీడింగ్ పాయింట్లు ఏర్పాట్లు చేయాలని కోరిన పిటిషనర్.



## సరికొత్త రూల్స్‌తో బిగ్ బాస్ సీజన్ 9

బుల్లితెర ప్రేక్షకులకి మంచి వినోదం పంచుతున్న బిగ్ బాస్ రియాలిటీ షో సక్సెస్ ఫుల్‌గా ఎనిమిది సీజన్స్ పూర్తి చేసుకుంది. మరి కొద్ది రోజులలో సీజన్ 9 మొదలు కానుండగా, ఇప్పటికే ప్రమోషన్స్ మొదలు పెట్టారు. ఇటీవల పలు వీడియోలు విడుదల చేసి షోపై ఆసక్తి పెంచే ప్రయత్నం చేశారు. సెప్టెంబర్ 2025లో ఈ సీజన్ ప్రారంభం కానుండగా, ప్రస్తుతం షోకు సంబంధించి సన్నాహాలు చేస్తున్నారు. షోకి హోస్ట్‌గా కింగ్ నాగార్జుననే కొనసాగనున్నారని అధికారికంగా వెల్లడించారు. తాజా సమాచారం ప్రకారం, మేకర్స్ ఈ సీజన్‌లో కొన్ని కీలక మార్పులు చేస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా సీక్రెట్ రూమ్, రీ-ఎంట్రీ వంటి పాత కాన్సెప్ట్‌లను తప్పించాలన్న ఆలోచనలో ఉన్నారు. వీటి బదులుగా కొత్త మైండ్ గేమ్స్, ఇంటెన్స్ డ్రామా అంశాలపై ఎక్కువగా ఫోకస్ చేయనున్నారు. ఎలిమినేషన్ ప్రాసెస్‌కి సంబంధించి కూడా కొన్ని నూతన నియమాలు ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. గత సీజన్‌లో శారీరక శ్రమ ఎక్కువగా ఉండటం వలన , కొందరు కంటెస్టెంట్లకు ఒత్తిడికి గురైనట్టు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో ఈ సీజన్‌లో మానసిక స్థైర్యం, వ్యక్తిత్వ ప్రదర్శన, సామాజిక పరిపక్వత వంటి అంశాలపై ఎక్కువగా ఆధారపడే టాస్కులు ప్లాన్ చేస్తున్నారు.

## అధికారులపై ఎమ్మెల్యే ఫైర్



'ప్రజా సమస్యలు పట్టించుకోరా.. అసలు మీరు పని చేస్తున్నారా.. లేక టైంపాస్ కోసం కార్యాలయానికి వస్తున్నారా?' అంటూ బడంగ్‌పేట్ కార్పొరేషన్ అధికారుల పని తీరుపై మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడ, మల్లాపూర్, మామిడిపల్లి గ్రామాల్లోని డివిజన్ల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, స్థానికంగా నెలకొన్న సమస్యలపై మంగళవారం మునిసిపల్ కార్యాలయంలో వివిధ విభాగాల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. కమిషనర్ పనితీరుతో పాటు ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, తదితర విభాగాల పనితీరుపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చిన ఆమె.. వాటి పరిష్కారంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. అధికారుల నుంచి సరైన సమాధానం రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేషన్ పరిధిలో పెండింగులో ఉన్న అభివృద్ధి పనుల్లో జాప్యం తగదని, వాటిని సకాలంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే సబితారెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పి.సరస్వతి, డీఈఈ వెంకన్న, మేనేజర్ నాగేశ్వర్‌రావు, ఏఈ హరీశ్, టీపీవో కిరణ్‌కుమార్, ఏవో అరుణ, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, వర్క్ ఇన్‌స్పెక్టర్లు రాకేశ్, వినయ్, సంపత్, కల్యాణ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# నానితో భాగ్యశ్రీ

నేచురల్ స్టార్ నాని నటించనున్న 'ది ప్యారడైజ్' చిత్రానికి సంబంధించిన కాస్టింగ్ పనులు ఊపందుకున్నాయి. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ప్రస్తుతం ఈ సినిమాలో నాని సరసన నటించేందుకు తగ్గ హీరోయిన్ కోసం పరిశీలన జరుపుతున్నాడు. ఈ క్రమంలో భాగ్యశ్రీ బోర్సేను హీరోయిన్‌గా ఫిక్స్ చేసినట్లు సమాచారం. ఇప్పటికే పలు టాప్ యంగ్ హీరోల పక్కన నటిస్తున్న ఆమెకి మంచి క్రేజ్ ఉండటంతో, ఈ క్రేజ్ తమ సినిమాకి బలంగా ఉపయోగపడుతుందని మేకర్స్ భావిస్తున్నారట. త్వరలో అధికారిక ప్రకటన వెలువడనుందని ఫిల్మ్‌నగర్ వర్గాలు చెబుతున్నాయి.

## కాంగ్రెస్ పాపం.. ప్రజలకు శాపం

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి విమర్శల దాడికి దిగారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా.. కాంగ్రెస్ పాలనపై చురకలు అంటించారు. కృష్ణా, గోదావరి నదుల నిండా నీళ్లు పారుతున్న, వాటిని ఎత్తిపోయకుండా కాంగ్రెస్ సర్కార్ కక్షగట్టిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన చేతగాక అన్ని వ్యవస్థలు పతనమవుతున్నాయని ఆరోపించారు. నీళ్లు కొనలేక, పాట్లు పడలేక ప్రజల అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేటీఆర్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో.. 'పల్లెల్లో సాగునీళ్లు లేవు..పట్నంలో తాగునీళ్లు లేవు. నాడు ఇంటింటికీ నల్లా నీళ్లు.. నేడు సాగు, తాగునీళ్లు లేక జనం కన్నీళ్లు. కృష్ణా, గోదావరి నదుల నిండా నీళ్లు పారుతున్న, వాటిని ఎత్తిపోయకుండా కక్షగట్టిన కాంగ్రెస్ సర్కార్. కాళేశ్వరం గేట్లు తెరిచిపెట్టారు, పాలమూరు రంగారెడ్డి పనులు పడావుపెట్టారు. సర్కారు మోసానికి సాక్ష్యంగా వెలవెలబోతున్న రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు. అడుగంటుతున్న బోర్లు, పడావుపడ్డ పొలాలు. వ్యవసాయానికే కాదు .. వ్యక్తిగత అవసరాలకు లేని నీళ్లు. సాగునీళ్లను వదిలిపెట్టి తాగునీళ్లకూ బలిపెడుతున్న ప్రభుత్వం. రెండు రోజులు ఎదురుచూసినా రాని ట్యాంకర్లు. ఎన్ని సార్లు ఫోన్లు చేసినా స్పందించని అధికారులు. సర్కారు




నిర్వహణ లోపంతో ఏకంగా రోజుకు ఏకంగా ఎనిమిది వేల ట్యాంకర్ల డిమాండ్. పాలన చేతగాక పతనమవుతున్న వ్యవస్థలు. నీళ్లు కొనలేక, పాట్లు పడలేక ప్రజల అవస్థలు. కాంగ్రెస్ పాపం, ప్రజలకు శాపం. జాగో తెలంగాణ జాగో' అని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై సెటైరికల్ ట్వీట్ చేశారు.

02 EVENING EDITION
బుధవారం | 16 జూలై 2025
www.suryaa.com 4PM
నేటి దినపత్రిక సూర్య www.suryaa.com EVENING EDITION 4PM

# ఇన్‌స్టాగ్రామ్‌లో అసభ్యకర వీడియోలు.. అక్కాచెల్లెళ్లు అరెస్టు

ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ కోసం హద్దులుమీరి మరీ వీడియోలు చేస్తున్నారు. డబ్బు సంపాదన కోసం కొందరు ఆ మార్గాన్ని ఎంచుకుంటున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని సంభల్‌కు చెందిన ఇద్దరు అక్కాచెల్లెళ్లు కూడా తమ ఇన్‌స్టా అకౌంట్‌తో ఫుల్ సంపాదించారు. అయితే వాళ్లు చాన్నాళ్లుగా తమ సోషల్ మీడియా అకౌంట్‌లో అసభ్యరకమైన వీడియోలను పోస్టు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో నలుగురు వ్యక్తులను మంగళవారం అరెస్టు చేశారు. దాంట్లో సంభల్‌కు చెందిన ఇద్దరు అక్కాచెల్లెళ్లు కూడా ఉన్నారు. రెచ్చగొట్టే రీతిలో ఆ వీడియోలు ఉన్నట్లు గుర్తించారు. అసభ్యరమైన భాషను కూడా వాడుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఇన్‌స్టాలో పోస్టు చేస్తున్న కాంటెంట్‌తో ఆ ఇద్దరూ ప్రతి నెలా సుమారు 30 వేల వరకు ఆర్జిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఎస్పీ కృష్ణ కుమార్ బిష్ణోయ్ ఆ ఇన్‌స్టా గ్యాంగ్ గురించి మరిన్ని వివరాలు తెలిపారు. మెహరుల్ నిషా అలియాస్ పారి, మెహక్, హీనా అనే ముగ్గురు అమ్మాయి ఇన్‌స్టా అకౌంట్ నడిపిస్తున్నట్లు తేల్చారు. అభ్యంతరకరమైన వీడియోలను తీసి వాటిని ఇన్‌స్టాలో పోస్టు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో ఫాలోవర్ల సంఖ్యను పెంచేందుకు ఈ ప్రయత్నాలు చేశారు. జరార్ ఆలమ్ అనే మరో వ్యక్తిని కూడా ఈ కేసులో అదుపులోకి తీసుకున్నారు. కాంటెంట్ క్రియేషన్, ప్రమోషన్‌కు అతను పాల్పడుతున్నట్లు తేల్చారు. అస్మోలీ పోలీసు స్టేషన్‌లో మెహక్, పారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇన్‌స్టా అకౌంట్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు. భారతీయ న్యాయ సంహితలోని 296(బీ), ఐటీ చట్టంలోని సెక్షన్ 67 ప్రకారం కేసు బుక్ చేశారు. అసభ్యకరమైన కాంటెంట్‌ను ఎవరూ షేర్ చేయవద్దు అని పోలీసులు వార్నింగ్ ఇచ్చారు.





## వెస్టిండీస్@27 ఆలౌట్


ఆస్ట్రేలియాతో జరిగిన మూడో, చివరి టెస్టులో వెస్టిండీస్ అత్యంత చెత్త ప్రదర్శనతో నిరాశ పరిచింది. ఈ మ్యాచ్‌లో ఆతిథ్య విండీస్ రెండో ఇన్నింగ్స్‌లో 27 పరుగులకే చాపచుట్టేసింది. ఆస్ట్రేలియాను 121 పరుగులకే ఆలౌట్ చేసిన విండీస్ 204 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేక పోయింది. కంగారూలను తక్కువ స్కోరుకే ఆలౌట్ చేసిన ఆనందం విండీస్ ఎక్కువ సేపు మిగలలేదు. ఆస్ట్రేలియా బౌలర్లు మిచెల్ స్టార్క్, స్కాట్ బోలాండ్ చిరస్మరణీయ బౌలింగ్‌తో విండీస్‌ను 27 పరుగులకే ఆలౌట్ చేశారు. కాగా, ప్రపంచ టెస్టు చరిత్రలో ఇది రెండో అత్యల్ప స్కోరు కావడం విశేషం. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 176 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించి మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 30తో క్లీన్ స్వీప్ చేసింది. ఊరిస్తున్న లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన విండీస్‌కు స్టార్క్ తన తొలి ఓవర్‌లోనే కోలుకోలేని దెబ్బ తీశాడు. ఈ ఓవర్‌లో స్టార్క్ మూడు వికెట్లను పడగొట్టాడు. ఆకాశమే హద్దుగా చెలరేగి పోయిన స్టార్క్ 15 బంతుల వ్యవధిలోనే ఐదు వికెట్లను పడగొట్టి నయా చరిత్ర సృష్టించాడు. టెస్టు క్రికెట్‌లో మరే బౌలర్ కూడా ఇంత తక్కువ బంతుల్లో ఐదు వికెట్లను పడగొట్టలేదు. మొత్తం స్టార్క్ 9 పరుగులు మాత్రమే ఇచ్చి ఆరు వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. మరోవైపు స్కాట్ బోలాండ్ హ్యాట్రిక్ నమోదు చేసి విండీస్‌ను తక్కువ స్కోరుకే కుప్పకూల్చడంలో తన పాత్రను పోషించాడు. బోలాండ్ ఇన్నింగ్స్ 14వ ఓవర్ తొలి బంతికి జస్టిన్ గ్రీవ్స్ (11), తర్వాతి బంతికి షమర్ జోసెఫ్, మూడో బంతికి జొమెల్ వర్రికాన్‌ను ఔట్ చేసి హ్యాట్రిక్ నమోదు చేశాడు. ఇక స్టార్క్ జైడెన్ సీల్స్(0)ను ఔట్ చేయడంతో విండీస్ ఇన్నింగ్స్ 14.3 ఓవర్లలో 27 పరుగుల వద్ద ముగిసింది.

# ప్రతి మహిళ ఖాతాలోకి రూ.2500..!

## పోస్టాఫీస్ వద్ద క్యూ కట్టిన మహిళలు

నేటి సమాజంలో నిజం కంటే అబద్ధాలు వేగంగా వ్యాప్తి చెందుతున్నాయి. ముఖ్యంగా సోషల్ మీడియా వాడకం ఎక్కువ అవ్వడం వల్ల.. ఆధారాలు లేని వార్తలు, పుకార్లు క్షణాల్లో ప్రజల్లోకి వెళ్లిపోతున్నాయి. దీనివల్ల లాభాల కంటే కూడా అనర్థాలే ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. ప్రజలు వాస్తవాలను నిర్ధారించుకోకుండానే నమ్మేసి, తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారు. కొన్నిసార్లు ఈ ప్రచారాలు వ్యక్తుల జీవితాలపై, సామాజిక సామరస్యంపై, చివరకు ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. విశ్వసనీయత కోల్పోవడం, అనవసర భయాందోళనలు, ఆర్థిక నష్టాలు వంటివి అబద్ధ ప్రచారం వల్ల జరిగే కొన్ని ప్రధాన అనర్థాలుగా చెప్పకోవచ్చు. ఇందుకు తాజా ఉదాహరణగా.. తెలంగాణలోని మహాలక్ష్మి పథకంకు సంబంధించి జరిగిన ఒక ప్రచారం ప్రజలను అయోమయానికి గురిచేసింది. మహాలక్ష్మి పథకంలో భాగంగా అర్హులైన మహిళలకు ప్రతినెలా రూ.2500 ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. అయితే.. పోస్టాఫీస్‌లో ఖాతా ఉంటేనే రూ.2500 జమ చేస్తారని ఒక అవాస్తవ ప్రచారం విస్తృతంగా సాగింది. ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన లేకపోయినా.. ఈ పుకారు నిజమని నమ్మి, హనుమకొండ జిల్లాలోని మహిళలు గత వారం రోజుల నుంచి పోస్టాఫీసుల వద్ద భారీగా క్యూ కట్టారు. కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారెంటీలలో 'మహాలక్ష్మి పథకం' ఒకటి. దీని కింద ప్రతినెలా అర్హులైన





మహిళలకు రూ.2500 ఆర్థిక సహాయం అందించాలని ప్రతిపాదించింది. ఇంకా ఈ పథకానికి సంబంధించి విధివిధానాలు ఇంకా ఖరారు కాలేదు.. రూ.2500 చెల్లింపు ప్రక్రియ ఇంకా ప్రారంభం కానప్పటికీ.. దానిపై వచ్చిన తప్పుడు ప్రచారం మహిళలను పోస్టాఫీసుల వైపు పరుగులు తీయించింది. హనుమకొండలో బాలింతలు, వృద్ధులు సైతం గంటల తరబడి ఎండలో వేచి ఉండి ఖాతాలు తీసుకున్నారు. దీనిపై తపాలా కార్యాలయ అధికారిని వివరణ కోరగా.. ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి అధికారిక సమాచారం రాలేదని స్పష్టం చేశారు. పోస్టాఫీసు ఖాతా సాధారణంగా అందరికీ ప్రయోజనకరమైనదే కాబట్టి.. వచ్చిన వారికి ఖాతాలు తెరుస్తున్నామని తెలిపారు. ఆరు గ్యారెంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకం ఎంతో ప్రతిష్టాత్మకం అయినది. దీనిలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అందిస్తుంది. ఈ పథకం 2023 డిసెంబర్ 9న ప్రారంభమై, లక్షలాది మంది మహిళలకు ప్రయోజనం చేకూరుస్తోంది. దీంతో పాటు.. అర్హులైన రేషన్ కార్డుదారులు, గృహ జ్యోతి పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారికి రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించే పథకం ఇది. వీటితో పాటు.. ప్రతినెలా రూ.2500 ఆర్థిక సహాయం అందించే పథకం కూడా ఉంది. అయితే ఇది ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో అమలులోకి రాలేదు. దీనిపై ప్రభుత్వం త్వరలోనే స్పష్టమైన మార్గదర్శకాలు, విధివిధానాలను ప్రకటించాల్సి ఉంది.



## బాలాసోర్‌లో విద్యార్థిని ఆత్మహత్యపై నిరసనలు

ఒడిశాలోని బాలాసోర్‌లో బీఈడీ విద్యార్థిని ఆత్మహత్య ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ఈ ఘటన రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. అది ముమ్మాటికీ బీజేపీ సిస్టమ్ చేసిన హత్య అని ప్రతిపక్ష కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై ఒడిశా వ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతోంది. విద్యార్థి సంఘాల నాయకులు, పలు పార్టీల నేతలు పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతున్నారు. ఈ ఘటనకు నిరసనగా బీజేడీ కార్యకర్తలు ఇవాళ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఒడిశా అసెంబ్లీ ఎదుట ఆందోళనకు దిగారు. వందలాది మంది నిరసనకారులు విధాన్ సభ ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు ఆందోళనకారులను చెదరగొట్టేందుకు నీటి ఫిరంగులు, టియర్ గ్యాస్ ప్రయోగించారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. మరోవైపు విద్యార్థిని ఆత్మహత్యకు నిరసనగా బిజు జనతాదళ్ బాలాసోర్ బంద్ పాటిస్తోంది.

## పెండింగ్ బిల్లులు రాక మాజీ సర్పంచ్ భర్త ఆత్మహత్యాయత్నం

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామంలో తన సొంత భూమి, బంగారం తాకట్టు పెట్టి అభివృద్ధి పనులు చేసిన మాజీ సర్పంచ్ తాళ్ల విజయలక్ష్మి . రూ.11 లక్షల బకాయిలు రావాలని ప్రభుత్వానికి ఎన్ని సార్లు బిల్లులు సమర్పించినా పట్టించుకోని అధికారులు . ఎన్ని సార్లు వేడుకున్నా బిల్లులు మంజూరు అవ్వకపోవడంతో, అప్పులు ఇచ్చిన వారికి సమాధానం చెప్పలేక మనస్తాపానికి గురైన విజయలక్ష్మి . అప్పులకు వడ్డీలు పెరిగాయని అప్పు ఇచ్చిన వారు వేధించడంతో ఆవేదనలో గడ్డి మందు గుళికలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ విజయలక్ష్మి భర్త రవి. చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉందని తెలిపిన వైద్యులు.

## కదులుతున్న బస్సులో ప్రసవించి... పసికందును కిటికీలో నుంచి బయటపడేసి

కదులుతున్న బస్సులో ఓ యువతి ప్రసవించింది. అనంతరం పసికందును బస్సు కిటికీలో నుంచి బయటకు విసిరేయడంతో బాబు చనిపోయాడు. ఈ సంఘటన మహారాష్ట్రలోని పర్భాణీ ప్రాంతంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం_ _ _ రితిక ఢీరీ అనే యువతి, అల్తాఫ్ షేక్‌తో కలిసి పూణే నుంచి పర్భాణీకి వెళ్తోంది. సంత్ ప్రయాగ్ ట్రావెల్స్‌లో స్లీపర్ కోచ్‌లో ఇద్దరు ప్రయాణిస్తున్నారు. పెత్రి-సెలూ రహదారిపై రాగానే రితికకు పురిటి నొప్పులు రావడంతో పండంటి మగ బిడ్డకు జన్మనించింది. వెంటనే బాబును గుడ్డలో మూటకట్టి బస్సులో కిటికీలో నుంచి షేక్ బయటపడేశాడు. డ్రైవర్ గమనించి కిటికీలో నుంచి వస్తువు బయటపడడంతో బస్సును నిలిపివేశాడు. డ్రైవర్‌ను వారిని ప్రశ్నించగా తన భార్య రితిక వాంతులు చేసుకోవడంతో గుడ్డతో సహా బయటపడేశానని వివరణ ఇచ్చాడు. డ్రైవర్‌కు అనుమానం రావడంతో రోడ్డు వెంట పరిశీలించగా పసికందు దేహం కనిపించింది. వెంటనే డ్రైవర్ 112కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు అక్కడికి చేరుకొని ఇద్దరు అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు. ఇద్దరు భార్యభర్తలమని సమాధానం చెప్పారు. దంపతులమని చెప్పడానికి సరైన ఆధారాలు వారి వద్ద లేవు. ఏడాదిన్నర నుంచి పుణేలో కలిసి ఉంటున్నామని పోలీసులకు ఇద్దరు వివరణ ఇచ్చారు. యువతిని ఆరోగ్య పరీక్షల నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. బిఎన్ఎస్ సెక్షన్ల కింద 94(3)(5) కింద కేసు నమోదు చేసి పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు. పసికందు మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు.

## భువనగిరిలో కారుతో ఢీకొట్టి భర్తను చంపించిన భార్య

### ప్రియుడితో కలిసి ఘాతుకం

యాదాద్రి భువనగిరి జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. భార్య తన ప్రియుడు, తమ్ముడితో కలిసి కట్టుకున్న భర్తనే హత్య చేయించింది. యాదాద్రి ఏసిపి శ్రీనివాస్ నాయుడు తెలిపిన కథనం ప్రకారం..ఈనెల 14న మోటకొండూరు మండలం, కాటేపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వస్తువుల స్వామి అనే వ్యక్తి మృతి చెందాడు. అయితే, మృతుడి బంధువులు హతుడి భార్య స్వాతిపై అనుమానం వ్యక్తం చేశారు. దీంతో పోలీసులు ఈ ప్రమాదంపై లోతుగా దర్యాప్తు చేయగా.. హత్యకోణం బయటపడింది. జిల్లాలోని ఆత్మకూరు మండలం, పల్లెర్లకు చెందిన వస్తువుల స్వామి (38)తో మోత్కూరు మండలం, దాచారం గ్రామానికి చెందిన స్వాతితో 20 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పల్లెర్లలోనే ఉంటూ భువనగిరి పట్టణంలోని ఓ ట్రాక్టర్ షోరూం లో మేనేజర్‌గా స్వామి పనిచేస్తున్నాడు. భార్య స్వాతి కూడా ఇదే షోరూమ్‌లో పనిచేస్తోంది. తుర్కపల్లి మండ లం, పల్లెపహాడ్‌కు చెందిన సాయికుమార్‌తో స్వాతికి ఏర్పడిన పరిచయం వివాహేతర సంబంధానికి దారితీసింది.

## హాట్ దిశా

తెలుగులో ఎంతో మంది ముద్దుగుమ్మలు తమ అందచందాలతో, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కానీ ఆతర్వాత టాలీవుడ్ కు దూరం అయ్యారు. తెలుగులో కొన్ని సినిమాలే చేసి ఆ తర్వాత బాలీవుడ్ కు చెక్కేసినవారు చాలా మంది ఉన్నారు. కొంతమంది ముద్దుగుమ్మలు ఒకటి రెండు సినిమాలతోనే పరిమితం అవుతున్నారు. పెళ్లి చేసుకొనో.. లేక అవకాశాలు లేక సినిమాలకు దూరం అయ్యారు. ఒక ముద్దుగుమ్మ తెలుగులో రెండే సినిమాలు చేసింది. అందులో ఒకటి డిజాస్టర్ కాగా ఓ సినిమా సంచలన విజయం సాధించింది. కానీ ఈ బ్యూటీకి ఆఫర్స్ మాత్రం లేదు. ఇప్పుడు ఒకొక్క సినిమాకు రూ. 3 కోట్లు వసూల్ చేస్తుంది ఈ చిన్నది. అలాగే ఆమె ఆస్తి పాస్తులు కూడా కోట్లల్లో ఉన్నాయి. అంతే కాదు ఇండస్ట్రీలో ఆమెను మించిన హాట్ బ్యూటీ లేదు.

